సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి

ముఖ్య నేతలు కోరితేనే కాంగ్రెస్‌లో చేరా

- పదవులపై నాకు ఆశ లేదు
- మళ్లీ పోటీ చేసే ఓపికా లేదు
- ఇందిరకు, నాకు విభేదాలు లేవు
- స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

స్టేషన్ ఘన్‌పూర్, డిసెంబర్ 19 : 'బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన నేను కాంగ్రెస్ ముఖ్య నాయకుల కోరిక మేరకు, పార్టీకి నా అవసరం ఉందంటేనే కాంగ్రెస్‌లో చేరాను.. నా అంతట నేను కాంగ్రెస్‌లో చేరలే'దని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. గురువారం జనగామ జిల్లా స్టేషన్‌ఘన్‌పూర్‌లో ఆయన మాట్లాడుతూ తన 30 ఏళ్ల రాజకీయ జీవితంలో ఎన్నో పదవులు అనుభవించానని, బీఆర్ఎస్‌లో ఉన్నప్పుడు డిప్యూటీ సీఎంగా కూడా పనిచేశానని గుర్తుచేశారు. ఇక మిగిలింది సీఎం పదవేనని, అది తనకు రాదని, దాని మీద తనకు ఆశ లేదన్నారు. ఇక పదవుల మీద వ్యామోహం కానీ, ఒకరితో పోటీ పడే ఓపికా తనకు లేవని, 30 ఏళ్లుగా రాజకీయ పరంగా అండగా ఉంటున్న ఈ నియోజకవర్గాన్ని రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి చేసి, ప్రజల రుణం తీర్చుకోవడమే తన లక్ష్యమన్నారు. అదేవిధంగా ఎమ్మెల్యేగా రెండు సార్లు పోటీ చేసి ఓడిపోయిన పీసీసీ ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర, తనకు మధ్య విభేదాలు ఉన్నాయని, అందుకే ఆమె నియోజకవర్గానికి రావడం లేదని ప్రజలు అనుకుంటున్నారని, అందులో ఏ మాత్రం నిజం లేదన్నారు. ఇందిరకు ప్రొటోకాల్ లేకపోవడం వల్లనే ఇక్కడికి రావడం లేదేమోనని, ఆమెకు రాష్ట్రస్థాయిలో పదవి ఇవ్వాలని సీఎంను ఆమె ముందే కోరినట్లు కడియం తెలిపారు. పాత కాంగ్రెస్, కొత్త కాంగ్రెస్ నాయకులు అంటూ ఎలాంటి బేధాలు లేవని, ఏ అవసరం ఉన్నా నేరుగా తనని కలవచ్చని కడియం సూచించారు. మరో 18 నెలల్లో నియోజకవర్గ రూపురేఖల్ని మారుస్తానని ఆయన అన్నారు. సంక్రాంతి వరకు స్టేషన్ ఘన్‌పూర్‌ను మున్సిపాలిటీగా సీఎం ప్రకటిస్తారని దీంతో మరింత అభివృద్ధి జరుగుతుందన్నారు. రూ.25 కోట్లతో నియోజకవర్గ కేంద్రంలో 500 మందికి సరిపడా టౌన్ హాల్‌ను ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. స్టేషన్ ఘన్‌పూర్‌కు 250 ఇందిరమ్మ ఇళ్లను కేటాయిస్తానని, అర్హులైన నిరుపేదలకు మాత్రమే అందించాలని ఆయన నాయకులకు సూచించారు.

దగ్ధమైన పామాయిల్ తోట

తిమ్మంపేటలో పామాయిల్ తోట దగ్ధం

రూ.15లక్షల ఆస్తి నష్టం

జఫర్‌గఢ్, డిసెంబర్ 19 : మండలంలోని తిమ్మంపేట గ్రామానికి చెందిన గాదె వెంకటరత్నం అనే రైతుకు చెందిన పామాయిల్ పంట గురువారం దగ్ధమైంది. బాధిత రైతు తెలిపిన వివరాల ప్రకారం.. తనకున్న మూడు ఎకరాల వ్యవసాయ భూమిలో నాలుగేళ్ల క్రితం పామాయిల్ పంట సాగు చేసినట్లు తెలిపాడు. సంవత్సరానికి సుమారు రూ.లక్షకు పైగా ఖర్చు వస్తుందన్నారు. ప్రస్తుతం పామాయిల్ చెట్లు గెలలు వేస్తున్నాయని, పంట దిగుబడి వచ్చే సమయం సమీపించిందని తెలిపారు. బుధవారం సాయంత్రం పక్క రైతు తన వ్యవసాయ పొలంలో వరి కొయ్యలకు నిప్పు పెట్టాడని, మంటల వ్యాపించి తన పామాయిల్ తోటతోపాటు పైపు లైన్, డ్రిప్పు పూర్తిగా దగ్ధమైనట్లు ఆయన ఆవేదన వ్యక్తం చేశాడు. చేతికి అందివచ్చిన పంట, చెట్లు పూర్తిగా కాలిపోవడంతో సుమారు రూ.15లక్షలు వరకు ఆస్తి నష్టం జరిగిందన్నారు. ప్రభుత్వం ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని బాధిత రైతు ప్రభుత్వాన్ని కోరాడు. పక్క రైతుపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు బాధిత రైతు తెలిపారు.

అక్రమంగా అరెస్టు చేయడం సరికాదు

కాంగ్రెస్ ప్రభుత్వ తీరును ఖండించిన జీపీ ఉద్యోగులు, మాలలు

రఘునాథపల్లిలో ఎంపీడీవోకు వినతి పత్రం ఇస్తున్న జీపీ ఉద్యోగులు , తరిగొప్పులలో అరెస్టు అయిన మాలలు

రఘునాథపల్లి, డిసెంబర్ 19 : తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం చేపట్టిన చలో ఇందిరాపార్కుకు వెళ్లకుండా గురువారం పోలీసులతో ప్రభుత్వం అక్రమంగా తమను అరెస్టు చేయించడం తగదని పంచాయతీ ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షుడు ఉమ్మగోని రాజేశ్ అన్నారు. అక్రమ అరెస్టులను నిరసిస్తూ ఈ నెల 28, 29 తేదీల్లో రెండు రోజులపాటు చేపట్టనున్న ధర్నాకు అనుమతులు ఇవ్వాలని ఈ మేరకు గురువారం ఎంపీడీవోను కలిసి కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీని అమలు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. జీవో 51ఎత్తి వేయాలని, కారోబార్లు, బిల్‌కలెక్టర్లను అసిస్టెంట్ పంచాయతీ కార్యదర్శులుగా నియమించాలని కోరారు. సిబ్బందిని పర్మినెంట్ చేయాలన్నారు. ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. గ్రామ పంచాయతీ ఉద్యోగులు నల్ల రాజయ్య, ఆర్ రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

మాలల అరెస్టు అక్రమం

తరిగొప్పుల, డిసెంబర్ 19 : ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా చేపట్టిన మాల మహానాడు కార్యక్రమానికి వెళ్లకుండా అక్రమంగా అరెస్టు చేయడం తగదని మండల అధ్యక్షుడు సానది పోశయ్య అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన చలో అసెంబ్లీకి వెళ్తున్న వారిని ముందస్తు అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌లో పెట్టడం నిర్బంధమన్నారు. కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చిన మాలలపై సీఎం రేవంత్ రెడ్డి వివక్ష చూపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు చంద్రమౌళి, రవి, రాజు, ప్రభాకర్ పాల్గొన్నారు.

అరెస్టు చేయడం అన్యాయం

బచ్చన్నపేట : ఎస్సీ వర్గీకరణ శాస్త్రీయంగా జరుగడం కోసం మాలలకు జరుగుతున్న అన్యాయాన్ని అడగడానికి వెళ్తున్న మాలలను అక్రమంగా అరెస్టు చేయడం సరికాదని మాలమహానాడు జనగామ జిల్లా వర్కింగ్ అధ్యక్షుడు మల్యాల బాల్‌నర్సయ్య అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ వచ్చినప్పటి నుంచి ప్రభుత్వం సర్వేల ప్రకారం ఎవరు లబ్ధి పొందారు, ఎవరికి అన్యాయం జరిగిందో శాస్త్రీయంగా సర్వే చేసిన తర్వాతనే వర్గీకరణ చేపట్టాలన్నారు. దళితులకు రాజ్యాధికారం కోసం పోరాటాలు చేస్తుంటే కొన్ని పార్టీలు విడదీసి పాలిస్తున్నాయని అన్నారు. దళితుల మధ్య చిచ్చు పెడితే తగిన మూల్యం తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు తమ్మడి మహేందర్, చెవుల రాజేశ్, మల్యాల సురేశ్ పాల్గొన్నారు.

జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్ల శాతం ఉండాలి

జనగామ, డిసెంబర్ 19 (నమస్తే తెలంగాణ) : మాదిగ ఉపకులాలను వర్గీకరణచేసి జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్ శాతాన్ని అమలు చేయాలని జనగామ పట్టణ దళిత సంఘం నాయకుడు మల్లిగారి రాజు అన్నారు. ఈ మేరకు గురువారం హనుమకొండలో ఏబీసీడీ వర్గీకరణ ఏక సభ్య కమిషన్ చైర్మన్ జస్టిస్ డాక్టర్ షమీమ్‌అక్తర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు.

ఎస్సీ, ఎస్టీ వన్‌మెన్ కమిషన్ చైర్మన్‌ను కలిసిన వెల్ఫేర్ అసోసియేషన్

బచ్చన్నపేట, డిసెంబర్ 19 : బేడ బుడిగజంగాల ఉద్యోగుల వెల్ఫేర్ అసోసియేషన్ వరంగల్ జిల్లా శాఖ గురువారం ఎస్సీ, ఎస్టీ వన్‌మెన్ కమిషన్ షమీమ్ అక్తర్‌ను కలిశారు. రాష్ట్ర నాయకుడు పర్వతం తిరుపతి, జిల్లా నాయకుడు వెంకటేశ్ మాట్లాడుతూ ఉద్యోగుల నివేదిక ప్రకారం రాష్ట్రంలో ఎస్సీ కులాన్ని విభజించిన ప్రకారం వర్గీకరణ చేపట్టాలన్నారు. 57కులాల్లో ఎవరికీ ఉన్నత ఉద్యోగాలు, రాజకీయ పదవులు రాక ఆర్థికంగా వెనుకబడి ఉన్నారని ఆయనకు విన్నవించారు. రాష్ట్ర రాజధాని లో ఎకరం స్థలం కేటాయించి ఆత్మగౌరవ భవనం నిర్మించాలన్నారు. నా యకులు రామకృష్ణ, యాకయ్య, రమేశ్, సారంగపాణి, తిరుపతి పాల్గొన్నారు.

న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలి

జనగామ, డిసెంబర్ 19 (నమస్తే తెలంగాణ) : తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగులు చేస్తున్న నిరవధిక సమ్మె గురువారం 10వ రోజుకు చేరుకుంది. తెలంగాణ విద్యావంతుల వేదిక జిల్లా కన్వీనర్ కోవడం కుమారస్వామి, ఆయుష్మాన్ హాస్పిటల్ అధినేత డాక్టర్ కల్నల్ భిక్షపతి, తెలంగాణ లెక్చరర్స్ ఫోరం జిల్లా అధ్యక్షుడు గడ్డం మనోజ్‌కుమార్, జనగామ రచయితల సంఘం సాహితీ, కళావేదిక సభ్యులు జీకృష్ణ, సోమ నరసింహాచారి, లగిశెట్టి ప్రభాకర్ ఈ సందర్భంగా దీక్షా శిబిరాన్ని సందర్శించి ఉద్యోగులకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగులు చేస్తున్న న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా జేఏసీ అధ్యక్షుడు తాడోరు రమేశ్, కార్యదర్శులు బైరగోని దయాకర్‌గౌడ్, కోశాధికారి గోలి రవీందర్‌రెడ్డి, శ్రీలత, శ్రీనివాస్, రాణి, రమ్య, మహాలక్ష్మి, అన్నపూర్ణ, మమత పాల్గొన్నారు.

ప్రమాదానికి కారణమైన డ్రైవర్‌పై కేసు

చిల్పూరు, డిసెంబర్19 : మండలంలోని శ్రీపతిపల్లి గ్రామానికి చెందిన బత్తిని చంద్రమౌళి బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి వరంగల్‌లోని ఓ ప్రైవేట్ దవాఖానలో చికిత్స పొందుతున్న విషయం విదితమే. కాగా చంద్రమౌళి కుమారుడు బత్తిని ప్రశాంత్ ప్రమాదానికి కారణమైన టాటా ఏస్ వాహనం డ్రైవర్ కొంచెం వెంకన్నపై చర్యలు తీసుకోవాలని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై సిరిపురం నవీన్‌కుమార్ తెలిపారు.

ఢిల్లీకి బయలుదేరిన బాల ఒగ్గు కళాకారులు

- ఈ నెల 26న కళాప్రదర్శన
- పాల్గొననున్న ప్రధాని నరేంద్ర మోదీ

ఢిల్లీ వెళ్తున్న బాల కళాకారులతో డైరెక్టర్ మామిడి హరికృష్ణ

లింగాలఘనపురం, డిసెంబర్ 19 : ఒగ్గుకళకు పుట్టినిల్లు అయిన మండలంలోని మాణిక్యపురం కళాకారులకు మరో అరుదైన అవకాశం లభించింది. 10-15యేళ్ల వయసు గల బాల ఒగ్గు కళాకారులకు ఢిల్లీలో ప్రదర్శన ఇచ్చే అవకాశం లభించింది. భారత ప్రభుత్వ సాంస్కృతిక మంత్రిత్వశాఖ, సంగీత నాటక అకాడమీ ఆధ్వర్యంలో ప్రతి ఏటా 'వీర్ బాల దివస్'(బాలవీరుల దినోత్సవం) చేపడుతున్నది. ఈ వేడుకలో పాల్గొనేందుకు తెలంగాణ రాష్ట్రం తరపున ఒగ్గుడోలు విన్యాసం కళా ప్రదర్శనకు ఆత్మీయ ఆహ్వానం అందింది. 24మంది బాల ఒగ్గు కళాకారులకు ఉస్తాద్ బిస్మిల్లా ఖాన్ జాతీయ పురస్కార్ గ్రహీత ఒగ్గు రవి పది రోజులపాటు శిక్షణ ఇచ్చారు. ఢిల్లీలో భారత మండపంలో ఈ ప్రదర్శన ఇవ్వనున్నారు. ఈ ప్రదర్శనలో ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొని కళావిన్యాసాలను తిలకించనున్నారు. హైదరాబాద్ నుండి ఢిల్లీకి గురువారం తరలిన బాల ఒగ్గు కళాకారులను భాషా సాంస్కృతికశాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ అభినందించారు. కార్యక్రమంలో ఒగ్గు రవి, సమన్వయకర్తలు శరత్ సుంకరి, గాజర్ల బుగ్గయ్య, మరికుక్కల అశోక్, దీకొండ రాజశేఖర్, మేకల ప్రశాంత్ పాల్గొన్నారు.

తెలంగాణ గ్రామీణ బ్యాంకుగా ఏపీజీవీబీ

మాట్లాడుతున్న ఏపీజీవీబీ మేనేజర్ గురుప్రీత్ సింగ్

బచ్చన్నపేట, డిసెంబర్ 19 : ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు ఇక నుంచి తెలంగాణ గ్రామీణ బ్యాంకుగా మారనుందని ఆ శాఖ బచ్చన్నపేట మేనేజర్ గురుప్రీత్‌సింగ్ తెలిపారు. గురువారం బ్యాంకులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర సర్కార్ గ్రామీణ బ్యాంకును ఆనుసంధానం చేస్తూ ప్రతి రాష్ట్రానికి ఒకే రాష్ట్రం ఒకే గ్రామీణ బ్యాంకు ఉండేలా చర్యలు తీసుకుందన్నారు. మార్పులో భాగంగా తెలంగాణలో ఉన్న 493ఏపీజీవీబీలు, 9రీజినల్ ఆఫీసులు తెలంగాణ గ్రామీణ బ్యాంకులో విలీనం కానున్నాయని వెల్లడించారు. మార్పు పురస్కరించుకుని ఈ నెల 28, 29, 30, 31 తేదీల్లో బ్యాంకు సేవలు నిలిచిపోతాయని తెలిపారు. ఈ విషయాన్ని ఖాతాదారులు గమనించి బ్యాంకు అధికారులకు సహకరించాలన్నారు. నెట్ బ్యాంకింగ్, ఫోన్‌పే, గూగుల్‌పే, మొబైల్ బ్యాంకింగ్, ఏటీఎం వంటి సేవలకు అంతరాయం ఏర్పడుతుందన్నారు. ఖాతాదారులు ఈ నెల 27లోపు అత్యవసరమైన బ్యాంకింగ్ ఆర్థిక లావాదేవీలు నిర్వహించుకోవాలన్నారు. జనవరి 1 నుంచి మెరుగైన సేవలు ఖాతాదారులకు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. కార్యక్రమంలో ఫీల్డు ఆఫీసర్ అనూష, క్యాషియర్ పవన్‌కృష్ణ, ఆకాంక్ష తదితరులు పాల్గొన్నారు.

తమ్మడపల్లిలో సర్వేను పరిశీలిస్తున్న జేసీ రోహిత్‌సింగ్

ఇందిరమ్మ ఇండ్ల సర్వే పారదర్శకంగా చేపట్టాలి

సర్వేను పరిశీలించిన జేసీ రోహిత్‌సింగ్

బచ్చన్నపేట, డిసెంబర్ 19 : మండలంలో ఆయా గ్రామాల్లో నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పారదర్శకంగా చేపట్టాలని జేసీ రోహిత్‌సింగ్ సూచించారు. గురువారం మండలంలోని తమ్మడపల్లిలో ఆయన సర్వేను పరిశీలించారు. ఆనంతరం ఆయన మాట్లాడుతూ అధికారులు దరఖాస్తులు చేసుకున్న ప్రతి ఇంటికీ వెళ్లి మూడు ఫొటోలు తప్పని సరిగా తీసి అప్‌లోడ్ చేయాలన్నారు. పూర్తి వివరాలను సేకరించాలన్నారు. ఇళ్లు రకం తప్పని సరిగా నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ ప్రకాశ్‌రావు, ఎంపీడీవో శ్రీనాథ్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి సౌజన్య, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

21న సీఎం కప్ విజేతలకు కప్‌ల ప్రదానం

జనగామ, డిసెంబర్ 19 (నమస్తే తెలంగాణ) : సీఎం కప్-2024 టోర్నమెంట్‌లో భాగంగా జిల్లాస్థాయిలో ఈనెల 12నుంచి 20వరకు వివిధ క్రీడా పోటీల్లో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో గెలుపొంది రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. ఎంపికైన వారికి ఈనెల 21న ఉదయం 9గంటలకు జిల్లా కేంద్రంలోని ధర్మకంచ మినీస్టేడియంలో కలెక్టర్, ప్రజాప్రతినిధులు కప్, మెడల్స్, సర్టిఫికెట్లు ప్రదానం చేస్తారని జిల్లా యువజన, క్రీడల అధికారి తెలిపారు.

తెలంగాణ గ్రామీణ బ్యాంకులో ఏపీజీవీబీ విలీనం

జనగామ, డిసెంబర్ 19 (నమస్తే తెలంగాణ) : జిల్లాల్లో సేవలందిస్తున్న ఏపీ గ్రామీణ వికాస్ బ్యాంక్ (ఏపీజీవీబీ) తెలంగాణలోని బ్రాంచ్‌లు జనవరి 1నుంచి తెలంగాణ గ్రామీణ బ్యాంకు(టీజీబీ)లో విలీనం కానున్నట్లు ఆ బ్యాంకు రీజినల్ మేనేజర్ శ్రీనివాస్ ప్రకటించారని లీడ్ బ్యాంక్ మేనేజర్ శ్రీధర్ తెలిపారు. ఈ మార్పుల నేపథ్యంలో ఈనెల 28నుంచి 31వరకు తెలంగాణలో ఏపీజీవీబీ సేవలు నిలిచిపోనున్నాయని, ఏటీఎంలు, ఆన్‌లైన్ నగదు లావాదేవీలతోపాటు ఇతర బ్యాంకు కార్యకలాపాలు పూర్తిగా స్తంభించనున్నాయన్నారు.

26మంది పింఛనుదారులకు సన్మానం

జనగామ, డిసెంబర్ 19 (నమస్తే తెలంగాణ) : పింఛనుదారుల దినోత్సవ సందర్భంగా గురువారం ఎర్రోజు రామస్వామి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో 26మంది పింఛనుదారులను సన్మానించారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలకుర్తి కృష్ణమూర్తి, ఉపాధ్యక్షులు జనార్ధన్‌రెడ్డి, సరాబు వీరన్న, విఠల్‌రెడ్డి, దస్తగిరి, చంద్రారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి అంబటి రాజయ్య, డిప్యూటీ జనరల్ సెక్రటరీ తొల్పునూరి రామచంద్రం, జిల్లా కోశాధికారి కొత్తూరి సంపత్ కుమార్ పాల్గొన్నారు.

స్టేషన్ ఘన్‌పూర్ ఆర్ఐగా కొలిపాక శ్రీకాంత్

స్టేషన్ ఘన్‌పూర్, డిసెంబర్ 19 : స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్ఐగా కొలిపాక శ్రీకాంత్ గురువారం బాధ్యతలు చేపట్టారు. హనుమకొండలోని తహసీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వర్తించిన శ్రీకాంత్ 317జీవో ద్వారా జనగామ జల్లా రఘునాథపల్లి తహసీల్దార్ కార్యాలయానికి బదిలీపై వచ్చారు. కాగా రఘునాథపల్లిలో రెండేళ్లుగా విధులు నిర్వర్తించి గురువారం స్టేషన్ ఘన్‌పూర్ ఆర్ఐగా బదిలీపై వచ్చి విధుల్లో చేరారు.

ఏడు క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టివేత

నర్మెట, డిసెంబర్ 19 : అక్రమంగా తరలిస్తున్న ఏడు క్వింటాళ్ల పీడీఎస్ బియ్యంతోపాటు వాహనాన్ని సీజ్ చేసిన ఘటన మండలంలోని బొమ్మకూర్ గ్రామ పరిధిలో గురువారం చోటుచేసుకుంది. నర్మెట ఎస్సై నైనాల నాగేష్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని బొమ్మకూర్ గ్రామ పరిధిలో పోలీసులు పెట్రోలింగ్ చేస్తుండగా అనుమానాస్పదంగా మహీంద్ర బొలెరో వాహనంలో ఇద్దరు వ్యక్తులు దిగి పారిపోయారు. అనుమానం వచ్చి వాహనాన్ని తనిఖీ చేయగా అందులో 14ప్లాస్టిక్ సంచుల్లో ఏడు క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం ఉన్నట్లు గుర్తించామన్నారు. బియ్యం అక్రమంగా సరఫరా చేస్తున్న యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన మాడోత్ ఉమేశ్‌ను అరెస్టు చేసి రిమాండ్ చేసినట్లు తెలిపారు. బియ్యంతోపాటు బొలెరో వాహనాన్ని సీజ్ చేసినట్లు ఎస్సై తెలిపారు.

ట్రాక్టర్ కేజీవీల్స్ తగిలి వ్యక్తి దుర్మరణం

బచ్చన్నపేట, డిసెంబర్ 19 : ట్రాక్టర్ కేజీవీల్స్ తగిలి ఓ వ్యక్తి దుర్మరణం పాలైన ఘటన గురువారం రాత్రి మండలంలోని గోపాల్‌నగర్ సమీపంలో చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై హమీద్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని నక్కవానిగూడెంకు చెందిన గుంటిపల్లి యాదగిరి అనే వ్యక్తి తన ద్విచక్రవాహనంపై మండలంలోని చిన్నరామన్‌చర్ల వైపు వెళ్తున్నాడు. ఈ క్రమంలో బచ్చన్నపేటకు చెందిన శివరాత్రి వెంకటేశ్ తన ట్రాక్టర్‌పై కేజీవీల్స్ వేసుకుని అతివేగంతో వస్తూ గోపాల్‌నగర్ సమీపంలో యాదగిరి బైక్‌ను ఢీకొట్టాడు. ఈ ఘటనలో యాదగిరి తలకు బలంగా గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి కుమారుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెల్లడించారు.

గుర్తుతెలియని వాహనం ఢీకొని ఒకరి మృతి

జనగామ రూరల్, డిసెంబర్ 19 : మండలంలోని గానుగుపహాడ్ గ్రామ శివారులోని కొర్రతండాలో గుర్తుతెలియని వాహనం ఢీకొని ఒకరు మృతి చెందిన ఘటన గురువారం రాత్రి చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. నర్మెట మండలం బొమ్మకూర్ గ్రామ శివారు తండా అయిన రాళ్లబాయితండాకు చెందిన ఆటో డ్రైవర్ ఇస్లావత్ నవీన్‌ను గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా ప్రదేశానికి చేరుకొని మృతదేహాన్ని జనగామ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పాఠశాలకు వాటర్‌ప్లాంట్ బహూకరణ

బచ్చన్నపేట, డిసెంబర్ 19 : మండలంలోని దబ్బగుంటపల్లి గ్రామ ప్రాథమికోన్నత పాఠశాలకు మాడిశెట్టి ఉప్పలయ్య జ్ఞాపకార్థం ఆయన కుమారుడు సత్యనారాయణ రూ.20వేల విలువగల మినరల్ వాటర్‌ప్లాంటును పాఠశాలకు బహూకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు శారీరకంగా, ఆరోగ్యంగా ఉన్నప్పుడే మానసిక వికాసం కలుగుతుందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సత్యనారాయణను అభినందించారు. కార్యక్రమంలో హెచ్ఎం ఆమీర్, ఉపాధ్యాయులు గొట్టె కనుకయ్య, శ్రీ విద్య, దీక్షిత పాల్గొన్నారు.

ఆదమరిస్తే అంతే..

స్టేషన్ ఘన్‌పూర్, డిసెంబర్ 19 : మండలంలోని మీదికొండ గ్రామంలో ఓ రైతుకు చెందిన వ్యవసాయ బావి రోడ్డు పక్కన ప్రమాదకరంగా ఉంది. మీదికొండ నుంచి గోవర్ధనగిరి వెళ్లే దారి పక్కనే వ్యవసాయ బావి ఉంది. రాఘునాథపల్లి, జనగామ వెళ్లే వారు ఈ దారి నుంచే వెళ్తుంటారు. రాత్రి సమయంలో కానీ, ఫోన్ మాట్లాడుతూ, అత్యవసర సమయంలో ఆదమరిచి ప్రయాణిస్తే గమ్య స్థానం కాకుండా అనంత లోకాలకే చేరుకుంటారు. సంబంధిత అధికారులు స్పందించి బావి చుట్టూ రక్షణ గోడ ఏర్పాటు చేసి ప్రమాదాలు జరుగకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

గోవర్ధనగిరి రోడ్డులో ప్రమాదకరంగా ఉన్న బావి

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

jobs Apply Now!

★Wanted Teachers to Teach Science from II to VII purely English Medium, Come with Resume. Timings 9.00am to 3.00pm, Kothur, HNK. Cell: 6305686228, 9293920935
NTW-7707

★Next V.V. Marketers we are hiring Marketing Executives for solar Company experience & Freshers can also apply Quali: Degree/IT/Diploma. Cont: 9618290901
NTW-15302

CHANGE OF NAME

I, MAHENDAR KARRA, S/o. Dasharatham Karra, Age: 45 Yrs. Occ: Agriculture, R/o. H.No. 2-111, Mulkapally Village, Mogullapally Mandal, Jayashankar Bhupalpally District. TS. Pin: 506366. I have changed my name MAHENDAR KARRA to KARRA MAHENDAR REDDY. should be considered for all Records & Transactions.
- KARRA MAHENDAR REDDY

PLOTS FOR SALE

★80% బ్యాంకు లోన్‌తో వరంగల్ హైవే ఆనుకొని గేటెడ్ కమ్యూనిటీ DTCP అప్రూవ్డ్ ప్లాట్స్, కంప్లీట్ CC రోడ్స్, ఎల్రక్టిసిటీ, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, వాటర్ ట్యాంక్‌తో. సంప్ర: 8109994456.
NT-326623

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
అతి తక్కువ ఖర్చు
అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

రూ. 2088.49 కోట్ల విద్యుత్ బకాయిలు

వివరాలు వెల్లడించిన స్టేషన్‌ఘన్‌పూర్ విద్యుత్‌శాఖ ఆపరేషన్ డీఈ రాంబాబు

స్టేషన్ ఘన్‌పూర్, డిసెంబర్ 19 : స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్ పరిధిలో రూ.2088.49 కోట్ల విద్యుత్ బకాయిలు ఉన్నాయని, వినియోగదారులు వాటిని చెల్లించి విద్యుత్ సంస్థకు సహకరించాలని స్టేషన్ ఘన్‌పూర్ విద్యుత్‌శాఖ ఆపరేషన్ డీఈ వై రాంబాబు కోరారు. గురువారం డీఈ రాంబాబు 'నమస్తే తెలంగాణ'తో మాట్లాడుతూ స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్‌లో ప్రభుత్వానికి సంబంధించిన బకాయిలు రూ.1220.66లక్షలు కాగా, ప్రైవేట్ పరిధిలో రూ.867.73 లక్షలు బకాయిలు ఉన్నాయని తెలిపారు. డివిజన్‌లోని సెక్షన్‌ల వారీగా ప్రభుత్వ, ప్రైవేట్, వ్యవసాయానికి సంబంధించి బకాయిలు ఈ విధంగా ఉన్నాయి. జఫర్‌గఢ్ సెక్షన్ పరిధిలో ప్రభుత్వ బకాయిలు 219.14 లక్షలు కాగా, ప్రైవేట్‌లో రూ.115.14 లక్షలు, పాలకుర్తి రూరల్ పరిధిలో రూ.213.66, రూ.114.58, పాలకుర్తిటౌన్ పరిధిలో రూ.194.41, రూ.116.07, శివునిపల్లి పరిధిలో రూ.155.83, రూ.89.69, స్టేషన్ ఘన్‌పూర్ టౌన్ పరిధిలో రూ.154.80, రూ.141.84, రాజవరం పరిధిలో రూ.152.43, రూ.142.62, కొడకండ్ల సెక్షన్ పరిధిలో ప్రభుత్వ బకాయిలు రూ.130.49లక్షలు ఉండగా, ప్రైవేట్ పరిధిలో రూ.147.79 లక్షల బకాయిలు ఉన్నాయని ఆయన తెలిపారు. ఇందులో డివిజన్‌లో అత్యధికంగా ప్రభుత్వ బకాయిల